

# ప్రేమ మూగది!

★

* రచన : శ్రీమతి సత్యా రాధేయ. *

వాచీ వంక చూసుకున్నా నొక్కసారి!

సరిగ్గా పదిగంటలైంది. ఇంతలో సెకండ్ బెల్ కూడా మ్రోగింది ఉలిక్కిపడ్డాను ఆలోచన్లు వదలి.

అందరూ క్లాసుల్లోనికి వెళ్ళిపోతున్నారు. అమ్మాయిల గుంపు వైపు ఆత్రంగా చూశాను. కానీ నిరాశ ఎదురైంది అంతులేని ఆలోచనలతో అస్తవ్యస్తమైన మనసుతో శరీరాన్ని క్లాసులోనికి చేర్చాను.

మరొక పది నిముషాలు నాకు పదియుగాల్లా గడిచాయి, అప్పటికే లెక్చరర్ రావటం, తన ధోరణిలో ఏదో లెక్చర్ దంచేయడం కూడా నాకు గుర్తులు. ఇంతలోనే నా కళ్ళు వాకిలివైపు చూడగానే ఆనందంతో ఢళుక్కున మెరిశాయి.

తడబడే గొంతును సవరించుకొని 'మే ఐ కమిన్ సార్' అంది.

యస్, కమిన్! అన్నారు లెక్చరర్ తన ధోరణిలో.

చూడు లక్ష్మీ! ఇప్పుడు టైం పది, పదిహేను నిషాలు దాటింది ఇది ఫస్ట్ వార్నింగ్ నీకు. అన్నాడు సీరియస్ గా!

అలాగే సర్! అంది హృదయంలో చెలరేగే ఘోషన దిమింగి పడుతూ! కానీ ఆ గుండెల్లో ఎన్ని అగ్నిపర్వతాలు బ్రద్ధలవుతున్నా ముఖంలో ఏదో ప్రశాంతత, పెదవులపై చెరగని చిరునవ్వు.

అందంలో నిరాడంబరత్వం, మాటల్లో నిర్మలత్వం తొణికిస లాడుతూవుంటుంది. కానీ ఏదో బాధ ఆమెను మెలివేస్తుంటే ఏదో విషాదం తన అంతరాంతరాలలో ఇమిడి వుందని నాకెందుకో అనిపిస్తానేవుంది, ఆమెను చూసిన మొదటి నుంచి.

కానీ ఇంతవరకు ఆ అమ్మాయి పరిచయం లేదు, పలకరించే సాహసం లేదు. ఆమె బాధ వెనుక దాగిన విషాదాన్ని తెలుసుకోవాలని, చేతనైతే పరిష్కరించాలని ఆరాటపడుతోంది నా మనసు.

కానీ ఎలా? పరిచమే లేదే?

ఏది ఏమైనాసరే! ఆ అమ్మాయితో మాట్లాడాలి! ఒక స్వచ్ఛమైన మిత్రునిగా నా కర్తవ్యం నిర్వహిస్తాను. అందుకు ఎందురు అపార్థాలు చేసుకొన్నా పెడార్థాలు తీసికొన్నా స్వచ్ఛంద హృదయంతో ముందడుగు వేస్తాను.

ఇంతలో లాంగ్ బెల్ మ్రోగింది.

టక్కున లేచి క్లాసు నుండి బయటికినడిచి గేటు దగ్గర నిలిచాను, ఆ అమ్మాయి కోసం ఎదురు చూస్తూ!

ఏదో ఆత్రంగా వుంది కాబోలు పరుగులాంటి

నడకతో వచ్చింది. కానీ ఎవ్వరినీ గమనించకుండా గేటుదాటి వెళ్ళిపోసాగింది.

ధైర్యాన్ని కూడతీసుకున్నాను.

ఏమండీ! లక్ష్మిగారూ! అన్నాను తగ్గు స్వరంతో.

వినపడింది కాబోలు! టక్కున నిలబడి వెనక్కి తిరిగి చూసింది. సారీ! మిమ్మల్ని డిస్టర్బ చేశానేమో!

అబ్బే! అదేం లేదు చెప్పండి ఏమిటో? అంది అదే చిరునవ్వుతో నా..నాపేరు...చక్రపాణి... అదే...నేను...నేను...అబ్బే ఏం లేదు...మీకు అభ్యంతరం లేకుంటె మిమ్మల్ని కొన్ని విషయాలు అడిగి తెల్సుకోవాలని వుంది.

చూడండి చక్రపాణిగారూ! అంతభయం దేనికి?

నా సమాధానాలు, మీ సందేహాలను నివృత్తి చేయగలిగితే నేనెంతో అదృష్టవంతురాల్ని చెప్పండి!

ఇప్పుడు మీరెక్కడికైనా వెళ్ళాలా! అన్నాను.

అదేం లేదు... రెండ్రోజులనుండి ఆరోగ్యం బావుండక చాలా నోట్సు మిగిలి పోయింది అందువలన మన కాలేజి గార్డన్‌లో కూర్చొని వ్రాసుకొందామని వెళుతున్నా! సరే! చెప్పండి విషయాలేమిటో! భేతాళుని ప్రశ్నలడగరు కదా! కొంపదీసి.

అబ్బే! అవేం కాదండీ! అన్నాను నవ్వుతూ.


పదండి అక్కడే కూర్చుందాం! అంటూ గార్డన్ వైపుకు దారి తీసింది.

తనకు కాస్త దూరంలో గడ్డిలో కూర్చొని! చెప్పండి అంది.

ఇంకా సందేహిస్తున్నా రెందుకు? అంది సూటిగా చూస్తూ!

చూడండి లక్ష్మిగారూ! రోజూ మిమ్మల్ని క్లాసులో చూస్తూవుంటాను, పైకి మీరెంత చిరునవ్వులు చిందిస్తూన్నా మనసులో అగ్ని పర్వతాలు బద్ధలవుతూవుంటాయి. ముఖంలో ఎంత ప్రశాంతత కలిగివున్నా మీ గుండెల్లో దావానలం చెలరేగుతూంటుందని నేననుకుంటు


మీకు తెలుసా? మీరు ధరించియున్నది.
IS. No. 4964
సి. టెక్స్
బనియన్లని?
లేనిచో, నేడే "సి. టెక్స్" బనియన్లను
కొని ధరించండి.
అవి:- చక్కని అల్లిక - సరైన కొలత,
దీర్ఘ కాల మనిక, ధరించితే హాయినిచ్చును.
: తయారించువారు :
Grams: CEETEX Phone: 21290
CHOWDABIKAI KNITTING CO.,
KAMARAJ ROAD :: TIRUPUR-638 604


TEL: CEETEX PHONE: 21290
IS:4964
C.TEX
KNIT WEAR
MFRS. CHOWBAMBIKAI KNITTING CO. TIRUPUR-638604

న్నాను మీ కేమీ అభ్యంతరం లేకుంటే నన్నొక హితునిగా భావించి చెప్పగలరా?

చక్రపాణిగారూ! అంది ఉలిక్కిపడి! అంత వరకూ తలవంచి గడ్డిపోచల్ని తృంచుతూ ఆగిపోయింది.

ఆశ్చర్యం! టప్ టప్ అని రెండు కన్నీటి బిందువులు పచ్చికపై పడ్డాయి. కానీ నవ్వటానికి ఎంతో ప్రయత్నం చేస్తూనేవుంది.

మీ గతాన్ని కెలికి బాధ పెట్టివుంటే మన స్ఫూర్తిగా మన్నించండి లక్ష్మిగారూ?

నో...నాటెటాల్ ? నా మీద మీకింతటి ఆసక్తి కలిగినందులకు మీ వంటివారు నాకు పరిచయ మైనందులకు నాకెంతో సంతోషంగా వుంది చక్రపాణిగారూ.

అయితే! ఇంకేం బాధపడకుండా చెప్పండి! అన్నాను.

నా గాథ చెప్పి మిమ్మల్ని మరింత బాధ పెట్టిన దాన నవుతానేమొ!

అలా అనుకోగలిగితే ఇంత ధైర్యంగా మిమ్మల్ని ప్రశ్నించగలనా లక్ష్మిగారూ?

మాతృప్రేమకు, మమతానురాగాలకు, దూరమై కేవలం డబ్బు సంపాదించే యంత్రంగా తయారైన నా బ్రతుకు బరువుగా వుందని చెప్పమంటారా?

ఆశయాలను పెంచుకోలేక, ఆశలు త్రుంచుకోలేక, అడుగడుగునా చిత్రహింసలతో పడుతున్న బాధ చెప్పమంటారా? అటు బాధ్యతలు, ఇటు కర్తవ్యం, మరొకవైపు చదువు. వీటి మధ్యా నలిగిపోతున్న నన్ను గురించి ఏం చెప్పమంటారు! చెప్పండి! చక్రపాణిగారూ! అంటూ వచ్చే కన్నీటిని అతిప్రయాసతో అదిమి పట్టింది.

చూడండి లక్ష్మిగారూ! మీగాథ తెలుసుకోవాలని, ఆ బాధలనుండి మిమ్మల్ని దూరం చెయ్యటానికి ప్రయత్నించాలని అనుకుంటూ ధైర్యం చేశాను ఈరోజు.

హు! ఎంత పిచ్చివారండీ మీరు! లోకంలోని బాధలన్నీ మీ బాధలుగా భావిస్తారెందుకు? ఇలా అయితే మీకు తప్పక పిచ్చిపడుతుంది! అంది నవ్వుతూ.

కన్నీళ్ళను కూడా నవ్వుల జల్లులుగా చిలుపరించగల ఆమె ప్రతిభకు ఆశ్చర్యపోయాను.

అరే! టైం అయింది, పదండి వెళ్దాం. మిగిలినవి రేపు చెప్తాగా? అంది లేచి నిల్చుంటూ.

అలాగే చాలా థాంక్సండీ

నోమెన్షన్ ప్లీజ్...వస్తానింక...ఓకే!

♦ ♦ ♦

ఆరోజు కాలేజిలో సెమినార్ వున్నందు వలన ఒక గంట లేటుగా విడిచారు.

లక్ష్మివాళ్ళ ఇళ్ళుకూడా నేను వెళ్ళే దారిలోనే వున్నందువలన ఇరువురం కల్సి మాట్లాడుకుంటూ వెళ్తున్నాము.

కొద్ది దూరం వెళ్ళగానే ఆమె తమ ఇంటివైపు తిరిగి నడిచిపోయింది.

లక్ష్మిని గురించి ఆలోచిస్తూ అలాగే రూంకు చేరుకున్నాను.

సెల్ఫులో పుస్తకాలు పడేసి అలా టౌన్ కు వెళ్ళానిపించి వెంటనే బయల్దేరాను.

దారిలో మలుపు దగ్గర కాస్త ఆగాను.

లక్ష్మి రోజూ సాయంకాలం ఒక ట్యుటోరియల్ కాలేజిలో ఒకగంట ట్యూషన్ చెప్పి వస్తూ వుంటుంది. అందువలన ఆమెకూడా వచ్చే టైం అయింది కలిసి పోవచ్చుగదా! కాస్త వెయిట్ చేద్దాం అనిపించింది నాకు.

కానీ అడుగులు అప్రయత్నంగా ఆమె ఇంటి వరకూ లాకెళ్ళాయి.

ఇంటి మెట్లెక్కటంలో తటక్కున ఆగిపోయాను! లోపలనుండి వినరాని మాటలు వినవస్తూంటే అలాగే నిల్చిపోయాను చేష్టలుడిగి.

చూడు తల్లీ! ఎప్పుడో కాలేజివదిలితే ఇంత వరకూ ఎవరెవరి వెంటనో తిరిగి ఇప్పుడనగా ఇంటికొస్తే! అసలు ఇంట్లో మనుష్యులనే వారున్నారు వారికి తిండి అవసరం అనుకున్నావా? లేదా? ట్యూషన్ చెప్పటానికి వెళ్ళాల్సివుంది. ఇంట్లో పనులన్నీ ఎవరుచేస్తా రనుకున్నావ్? అంటూ ఓ ఆడగొంతు.

ఈ రోజు కాలేజిలో మీటింగు జరిగింది అందువల్లే ఆలస్యమైంది పిన్నీ, అంటూ నిర్మలంగా సమాధానమిచ్చింది లక్ష్మి. బహుశా ఆమె లక్ష్మికి సవతి తల్లి అయివుంటుంది అని అంచనా వేసుకున్నాను.

ఓ మై గాడ్! ఇంతటి నరకంలో కూడా చిరునవ్వులు చిందిస్తున్న లక్ష్మిని ఎలా అంచనా వెయ్యాలి?

మరుసటి రోజు యథాప్రకారంగా క్లాసుకు వెళ్ళాను.

ఆ రోజు లక్ష్మిరాలేదు. మనసెందుకో కలుక్కుమంది. ఆమెను గురించిన ఆలోచనలే మనసులో మెదిలాయి. నిన్నటిదినం ఇంటివద్ద సంఘటన నామనసులో మెదలింది అలాగే ఆలోచిస్తూ రూం చేరుకున్నాను చేసేది లేక. ఒకటి... రెండు...మూడు రోజులు వరుసగా గడిచి పోయాయి లక్ష్మి రాలేదు.

నాబాధ ఎవ్వరితో చెప్పుకోవాలో అర్థం కాని స్థితి ఏర్పడింది. అందుకని ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోతూతుంది. లక్ష్మి ఏమైంది?

రాత్రంతా నిద్ర పట్టలేదు.

లక్ష్మి ఇంట్లో సవతితల్లి బాధలు భరించలేక ఎక్కడికైనా వెళ్ళిపోయిందేమో! అనే భావన మనసులోకి రాగానే ఛలించి పోయాను ఒక్కసారిగా.

§ § §

సార్! అన్న పిలుపు వినగానే ఉలిక్కిపడి కళ్ళు తెరిచాను. ఎవరో తలుపు తడుతున్న శబ్ధమైతే వెంటనే వెళ్ళి తలుపుతీశాను.

ఆరేళ్ళ పిల్లవాడు అమాయకమైన చిరునవ్వుతో ముందు నిలిచాడు. ఒక్కసారిగా ఆశ్చర్య పోయాను. ఎదురింటి అక్కయ్య ఈ ఉత్తరం మీకివ్వమంది సార్! అంటూ చీటీ ఇచ్చి వెళ్ళి పోయాడు.

ఎవరు? ఎందుకు? అనేప్రశ్నలకు తావివ్వకుండా వెళ్ళిపోతున్న కుర్రాడిని ఆశ్చర్యంగా చూస్తూ ఆత్రంగా చీటి విప్పి చూసుకున్నాను.

చక్రపాణిగారూ! మన్నించండి!

ఇలా అనుకోకుండా మీకు దూరంగా వెళ్ళిపోతున్నందులకు నన్ను మనసారా మన్నించండి. నా సమస్యలకు రాజీకుదరక అపరిష్కృతమైన సమస్యలతో వెళ్ళిపోతున్నాను! కానీ ఈలోకం వదని వెళ్ళిపోనని మాత్రం మీకు మాట ఇస్తున్నాను.

నన్ను మరచిపోకండి!

ఇట్లు

"లక్ష్మి."

లక్ష్మి! అంటూ బిగ్గరగా అరిచాను! అంతే! నేనొక నిస్సహాయున్నయాను.

నా ఆశయం నెరవేరలేదు అంతే!